# అందం-ఆకర్షణ



– స్నేహానంద్

"అప్పూ!" నెమ్మదిగా తుమ్మెద జుమ్మని అన్నట్లు చెవిలో నోరుపెట్టి పిలిచాడు వాసవకుమార్.

"ఊ!" ఊహాలోకాల నుండి వెలికి రావడం ఇష్టం లేనట్లు మూలిగింది అపర్ణ.

"అంతా లాంచీలో వెళ్ళిపోయారు" అన్నాడు.

"వెళ్ళనీ!" ఇలా ఏకాంతంగా వుండడమే కోరుకుంటున్నాను' అన్న ధ్వని వినిపించిందామె జవాబులో.

"జీవితంలో రెండోమారు నిన్నొక మాట అడగాలని వుంది."

బదులు చెప్పకపోయేసరికి మళ్ళీ తనలో తను అనుకుంటున్నట్లు అనసాగాడు.

"పైలాపచ్చీసు పరువంలో జీవితం పరుగు లెడుతున్నప్పుడు యూనివర్సిటీలో యం.ఏ. పూర్తయాక అడిగానోసారి "నేనంటే నీకిష్ట మేనా?" అని. అప్పుడు నువ్వేమీ సమాధానం చెప్పలేదు. ఆరునెలలు వేచివుండి అమ్మ పట్టు దలకు లొంగి సరళ మెళ్ళో మూడుముళ్ళూ వేసాను.

పదేళ్ళు సరళతో వివాహ జీవితం-అమ్మ పోవడం సంతానం లేకుండానే సరళ నన్నొదిలి-వంటరివాడిని చేసి పరలోకానికి వెళ్ళడం-

అనుకోకుండా పదేళ్ళ తర్వాత నువ్వు మళ్ళీ మా కాలేజీకే లెక్చరరుగా బదిలీ కావడం.

నిన్ను చూస్తూ వుంటే మోడైపోయిన నా జీవితం మళ్ళీ చిగురిస్తుందని ఏదో ఆశ— ఇన్నాళ్ళూ నీవు అవివాహితగా వున్నది నాకోసమే నేమో అనిపిస్తుంది!

పదేళ్ళనాడు అడిగిన మాటే మరలా అడుగు తున్నాను. నేనంటే నీకిష్టమేనా?

నువ్వు 'ఊ' అంటే నా జీవితంలోమళ్ళీ వసంతం చిగురిస్తుంది.

తేనెవాకలు చిందిస్తూన్న వాసవ్ మాటలు, అపర్ణ హృదయాన్ని ఏదో మధురోహలలోకి లాక్కుపోయాయి.

పదేళ్ళు! జీవితంలో ఎంతో విలువైన దశా బ్దం! వృధా చేసుకున్నానా? వళ్ళు జలద రించింది అపర్ణకు.

పదేళ్ళ క్రితం మంచుకు ముదుచుకొన్న మల్లెమొగ్గలా ఎంత ముగ్ధమోహనంగా కనపడేది!

'యూనివర్సిటీ బ్యూటీ' బిరుదు తనను పూర్తిగా అహంతో నింపివేసింది.

'అప్పూ!'

'అప్పూ డాళింగ్'

'బ్యూటీ క్వీన్'

అంటూ అందమైన పుష్పం చుట్టూ జుమ్మని తిరిగే తుమ్మెదల్లా ఎంతోమంది యూనివర్సిటీలో చదివే యువకులు వూపిరి పీల్చుకోనిచ్చేవారుకాదు.

వాసవ్ "నేనంటే నీకిష్టమేనా?" అని అడిగి నప్పుడు 'అవును' అని సమాధానం చెప్పలేక పోయింది.

ఇంతమంది యువకులకు ఆరాధ్య దేవతగా, డ్రీమ్ గర్ల్‌గా వున్న అపర్ణ రేపు మిసెస్ వాసవ్‌గా మారితే

మరలా ఎవరైనా కన్నెత్తి తన వంక చూస్తారా?

పన్నెత్తి పలుకరిస్తారా?

యువ హృదయాలలో ఆరాధ్యదేవతగా వున్న తను స్థానభ్రంశం పొందుతుంది.

వారంతా రంజని వెంట తిరుగుతారు.

ఇప్పటివరకు 'యూనివర్సిటీ బ్యూటీ' అన్న పేరు అపర్ణకే వుంది. తన వివాహం అయిం దగ్గర్నుంచీ రంజనిని 'యూనివర్సిటీ బ్యూటీ' అంటారు.

ఆ ఆలోచనే అపర్ణకు ఎంతో భయంకరంగా తోచసాగింది!

రోజురోజుకు తన కడగంటి చూపు కోసం, పలకరింపు కోసం తపించేవారి సంఖ్య ఎక్కువవు తున్నది!

అందుకే వాసవ్‌కు సమాధానం చెప్పలేదు. ఆరు నెలలాగి సరళను వివాహం చేసికొన్నాడు.

తనూ? అలాగే వుండిపోయింది. కాలేజీలో లెక్చరరుగా జేరింది. బ్రహ్మచారి లెక్చరర్లతో పాటు వివాహిత లెక్చరర్లు కూడా అపర్ణ చుట్టూ

# కొంతమంది భర్తలు

కొంతమంది భర్తలు
నిరంకుశత్వానికి నిర్వచనాలు
హిట్లరుకు ముసోలినీకి వారసులు
తను పట్టిన కుందేలుకి మూడే కాళ్ళనే
పరమ మూర్ఖాగ్రేసర చక్రవర్తులు
కొంతమంది భర్తలు
పరమాణు యుగం నాటి మనుష్యులు
పాతరాతియుగం నాటివి మనస్సులు
ప్రాణమున్న మానినులకు రవంత స్థానమీయరు
మంగళ సూత్రాలకి మట్టెలకు ప్రాణం పెడ్తారు
కొంతమంది భర్తలు
ఘోరమైన ధన పిశాచాలు
కరెన్సీ నోట్ల కోసం కాసుకోసం
నాతి చరామి అని అగ్నిసాక్షిగా
పెళ్ళాడిన అర్థాంగినే సజీవ దహనం చేసే రాక్షసులు
కొంతమంది భర్తలు
భార్యల కొంగు చాటు భర్తలు
వ్యక్తిత్వం లేని పరమ హీనులు
బయట వీర శూర వ్యాఘ్రేశ్వరులు
ఇంటిలో మార్జాల కిశోరాలు
కొంత మంది భర్తలు
తమకు ప్రతిభ రవంత లేకపోయినా
పురుషాహంకారం మూర్తీభవించిన వారు జీతం భత్యం లేని పనిమనిషిగా
వెట్టి చాకిరీ చేసే బానిసగా భార్యని చూసే పరమ నికృష్టులు
కొంతమంది భర్తలు
అకళంకమైన అనురాగమూర్తులు
ఇరువురి తనువులు వేరైనా
మనసులొకటై మసలే వారు
ప్రణయ గీతానికి పల్లవి లాటివారు
సమాన హక్కుల నినాదాలెన్ని మిన్నందినా
భార్యల నుదుటి వ్రాత వ్రాసే అపరబ్రహ్మ పతిదేవుడు
సహృదయ భర్తల సహకారం గల స్త్రీలు
అదృష్ట పథంలో అభ్యుదయ పురోగాములు

మందరపు హైమవతి

వేరేవారు ఖాళీ సమయాలలో-మకరందంతో నిండిన పుష్పం చుట్టూ పరిభ్రమించే భ్రమరాలలా!

కాని కొంత కాలానికి వినీ వినీ విసుగుపుట్ట సాగింది. ప్రతివారు ముఖప్రీతి మాటలతో ముంచెత్తడం—వీలుంటే ఏదైనా ఛాన్సు కోసం మనసులో కుట్రలు పన్నటం-ఇంతేగా? మనస్ఫూర్తిగా వాసవ్‌లాగా ప్రేమించేవాడెవడైనా దొరుకుతాడా అని నిరీక్షించింది కొన్నాళ్ళు.

సంవత్సరాలు గడిచిన కొద్దీ శరీరంలో మార్పులు వస్తున్నాయే కాని అపర్ణ నిరీక్షణ ఫలించలేదు.

మనసులో ఏదో అనుమానం! పదేళ్ళ క్రితం' వున్నంత అందంగా వున్నానా?

ఉంటే మరి వెనుకటిలాగా వెంటబడి తిరిగే వారి సంఖ్యఆ ఏటికీ ఆ ఏటికీ తగ్గిపోతున్న దెందుకు?

సన్నజాజి మొగ్గలా వుండే అపర్ణ అరవిచ్చిన తెల్ల కలువలా మారిపోయిందా?

ఏ అందం ఆకర్షణలు చూసుకొని పదేళ్ళ నాడు తాను వాసవ్‌ను తిరస్కరించిందో ఈ రోజు అవి తనలో అంతగా లేవని మనసులో ఎక్కడో ఘోష వినపడుతున్నది.

వాసవ్ ఏమీ మారలేదు. పది సంవత్సరాలలో కొంచెం వళ్ళు చేసాడు. అంతే!

ఆ కళ్ళలో అదే ఆరాధనా భావం!

నిజానికి ఇంకా అతనికి తనంటే అదే అభిప్రాయం వుండడమే విశేషం. అదే వుంది.

"పిచ్చి వసూ! ఇంకా నేనంటే ఎందుకు నీకంత ఆరాధన. నీవు కోరుకున్న అపూ కాదు ఇప్పుడు నీ ముందున్నది"

"నాకు నీలో ఏమీ మార్పు కనబడడం లేదు. కాకపోతే నీలో ఏదో గాంభీర్యం—కళ్ళలో వెనుకటి లాలసత్వం పోయి ఏదో నైర్మల్యం, చలాకీతనం బదులు ఏదోపరిపూర్ణత్వం..అప్పటి కంటె యిప్పుడే నీవు నాకు అందంగా కనబడుతున్నావు" అన్నాడు వాసవ్.

బదులుగా అతని చేయి తన రెండు చేతులలోకి తీసుకొని నిమురుతూ వుండిపోయింది.

కాలేజి నుండి పిక్నిక్‌కు వచ్చిన బస్సు డ్రైవర్ పిలిస్తే లేచి వెళ్ళాడు వాసవ్.

మళ్ళీ ఏదో అనుమానం మొలకెత్తింది అపర్ణలో. తన అందం, ఆకర్షణా చెక్కు చెదర లేదంటున్నాడు వాసవ్! నిజమేనా?

ఆ వూహే ఎంతో మనోహరంగా వుంది! అపర్ణ మనసు గాలిలో తేలిపోసాగింది.

దూరంగా ఎవరో అపరిచిత యువకుడు నెబ్బుని తదేకంగా చూస్తున్నాడు.

అతని కన్నుల్లో కనపడే భావం అపర్ణకు చిరపరిచితమే! అందమైన అమ్మాయి కనపడ్డప్పుడు కనులార్పకుండా చూచే కోడెకారు యువకులలో కనపడే భావమే అది!

అంటే యింకా తన ఆకర్షణ, అందం వన్నె తరుగలేదన్నమాట!

'వాయిల్ చీరె బదులు నైలెక్సు చీరె కట్టుకుని వస్తే ఇంకా ఆకర్షణగా వుండేదాన్ని' అనే ఆలోచన మనసులోకి రాగానే అపర్ణ బుగ్గల్లో దానిమ్మ పూలు పూచాయి.

తన వంకే చూస్తున్న అపర్ణను చూచి హుషారుగా యీలవేసి కన్ను చికిలించాడు అపరిచిత యువకుడు.

అపర్ణ కళ్ళు అగ్నిగోళాల్లా నిప్పులు కురిశాయి! వెళ్ళిపోయాడతను.

డ్రైవర్‌తో మాట్లాడి తిరిగి వచ్చిన వాసవ్‌ను లతలా పెనవేసుకుపోయింది అపర్ణ. "వసూ! వెంటనే పెళ్ళి ఏర్పాట్లు చెయ్యి" అంటూ!

తనలో వాసవ్ చూస్తున్న అందం, ఆకర్షణ అంటే ఇప్పుడామెకు భయం కలుగుతున్నది.

*